# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి 9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -349 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం 6 ఏప్రిల్ 2026


## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

**నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ**

**ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం**

**60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు**



**అమరావతి ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** నీటి భద్రత సాధిస్తే.. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షాకాలం సీజన్ పూర్తయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఆదివారం నాడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణ-జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఆయన ప్రకటించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల మిగతా2లో...

## జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

**- ఏపీ మంత్రుల తీవ్ర విమర్శలు**



**అమరావతి, ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ )::** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్థసారథి వ్యాఖ్యానించారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు మిగతా2లో...

## విదేశాలకు వెళ్లి వచ్చిన అర్చకులు గర్భగుడిలో పూజలు చేయరాదు..

**ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు**

**శృంగేరి పీఠం, ధార్మిక పరిషత్ మార్గదర్శకాలు అమలు చేయాలని స్పష్టీకరణ**


**నిబంధనలు ఉల్లంఘిస్తున్నారంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ**



## అనంతపురం జిల్లాలో నేడు సిఎం పర్యటన


## తాడిపత్రిలో నీటి భద్రతపై సమావేశం

**అమరావతి ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పర్యటించనున్నారు. తాడిపత్రి నియోజకవర్గం, యాడికిలో నిర్వహించనున్న 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో సిఎం పాల్గొంటారు. అక్కడ సాగునీటి సంఘాలు, రైతులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నీటి ప్రయోజనాలు అందుకుంటున్న రైతులతో ఆయన మాట్లాడనున్నారు. తాడిపత్రి నియోజకవర్గ పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు. మిగతా2లో...



## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

**- అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ**



**గౌహతీ ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మిగతా2లో...

## ఎల్పీజీ కష్టాలు

**కిలో రూ.500కి చేరిక**

**భారంగా 'ఛోటా' సిలిండర్**

**పేదలు, వలస కార్మికులకు తప్పని తిప్పలు**

**బ్లాక్ మార్కెట్ దందాను కట్టడి చేయలేని ప్రభుత్వాలు**



2లో

## అమెరికాకు మరో ఎదురు దెబ్బ

**రెస్క్యూ విమానాన్ని కూల్చేసిన ఇరాన్..ఐదుగురు మృతి**

**దిగిరాకుంటే నరకమే : ట్రంప్ అల్టిమేటం**

**పట్టించుకోని టెహ్రాన్**

**గల్ఫ్‌పై కొనసాగుతున్న దాడులు**



**ఇరాన్, ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధంలో అమెరికా దళాలకు మరో ఎదురు దెబ్బ తగిలింది. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేయడం, దానిలో ఉన్న ఇద్దరు పైలట్లలో ఒకరు గల్లంతైన విషయం తెలిసిందే. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ విమానాన్ని కూడా కూల్చేశామని మిగతా2లో...

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు.

**శంకుస్థాపన చేసిన సీజేఐ-రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన**

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం**

**ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ మిగతా2లో...




## భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

**ఆరు శాతానికి తగ్గింపు : మూడీస్ నివేదిక**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** మూడీస్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను 6శాతానికి తగ్గించింది. గతేడాది ఆర్థిక వృద్ధి 6.8 శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో వృద్ధి వేగం మందగిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉందని మూడీస్ పేర్కొంది. భారతదేశ క్రెడిట్ రేటింగ్స్‌పై నివేదికను మూడీస్ ఆదివారం విడుదల చేసింది. యుద్ధం కారణంగా దీర్ఘకాలిక అంతరాయాలు ముఖ్యంగా ఎల్‌పీజీ రవాణా కారణంగా భవిష్యత్తులో గృహాలకు ఎల్‌పీజీ కొరత, అధిక ఇంధన, రవాణా ఖర్చులకు అలాగే దిగుమతి చేసుకున్న ఎరువులపై భారత్ ఆధారపడటంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని పేర్కొంది."పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అధిక ధరలు, పెరిగిన మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఎల్పీజీ కష్టాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):** మధ్యప్రాచ్య యుద్ధం వల్ల ఎల్పీజీ సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. 14.2 కిలోల గృహ సిలిండర్ బ్లాక్ మార్కెట్‌లో రూ.3000 వరకు అమ్ముడవుతోంది. అధికార ధర మాత్రం రూ.914 మాత్రమే. 5 కిలోల సిలిండర్ రీఫిల్ ధర కిలోకు రూ.400–500కు పెరిగింది. ఈ పరిస్థితిలో చిన్న సిలిండర్ ధర పెద్దదాని కంటే ఎక్కువైంది. అందుకే 'ఛోటా' సిలిండర్ ఇప్పుడు 'పెద్దది'గా మారిందని భావిస్తున్నారు. వలసకార్మికులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు ఈ ఐదు కిలోల సిలిండర్‌పై ఆధార పడుతుంటారు. కానీ ప్రస్తుత ధరల వల్ల రీఫిల్ చేయించడం మోయలేని భారంగా మారుతోంది. నోయిడాకు చెందిన పునీత్‌కుమార్ తన పాత ఐదు కిలోల చోటు సిలిండర్‌ను తిరిగి ఉపయోగించాలని భావించాడు. కానీ ఎల్పీజీ కొరత కారణంగా దాన్ని రీఫిల్ చేయించుకోలేకపోయాడు. ధరలు చాలా ఎక్కువగా ఉండటంతో, సాధారణ 14 కిలోల సిలిండర్ కోసం వేచి ఉండడమే మంచిదనుకున్నాడు. నోయిడాలోని రాహుల్ రంజన్ కూడా కిలోకు రూ.400 చెల్లించాలని అడిగారని చెప్పారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) చట్టబద్ధంగా 'చోటు', 'మినీ', 'అప్పు' అనే ఐదు కిలోల సిలిండర్లను అందిస్తున్నాయి. కానీ వాటి లభ్యత సమస్యగా మారడం ఆందోళనకరమని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రభుత్వం సరఫరా నిలకడగా ఉంటుందని చెప్పినా.. చాలా చోట్ల పది నుంచి 45 రోజుల వరకు సిలిండర్ డెలివరీ ఆలస్యం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ కోసం ప్రజలు గొడవలకు దిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా చిన్న సిలిండర్‌పై ఆధారపడే వలస కార్మికులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. అధిక ధరల కారణంగా కొంతమంది తమ గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. నోయిడాలోని ఒక స్ట్రీట్ ఫుడ్ విక్రేత గ్యాస్ కొనలేక బొగ్గు స్టవ్‌కు మారాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆ తర్వాత అతను స్వగ్రామానికి వెళ్లిపోయాడు. చిన్న సిలిండర్ ఒకప్పుడు మధ్యతరగతి వారికి గుర్తుగా ఉండేది. ఇప్పుడు అదే పేదలకు జీవనాధారం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దాన్ని పొందడం కష్టమైంది. ముంబయి, ఢిల్లీ వంటి నగరాల్లో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు ఈ సిలిండర్లపై ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు వాటి రీఫిల్ ధరలు అధికంగా ఉండటంతో వ్యాపారం కొనసాగించడం కష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. పోలీసులు బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నా.. అక్రమ దందా మాత్రం ఆగటం లేదు. ప్రభుత్వం ఈ మినీ సిలిండర్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. వలస కార్మికులకు 30,000 సిలిండర్లు పంపిణీ చేశారు. మార్చి 23 తర్వాత 3.9 లక్షల సిలిండర్లు అమ్ముడయ్యాయి. అయితే ధర కూడా పెరిగి రూ.649కు ఎగబాకింది. ఈ సిలిండర్లు సులభంగా పొందవచ్చని కంపెనీలు చెప్తున్నా.. వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. చాలా చోట్ల అవి అందుబాటులో లేవని ప్రజలు చెప్తున్నారు. బుకింగ్ చేసినా స్టాక్ లేదని చెప్పడం, హెల్ప్‌లైన్ పని చేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు మరో ఎదురు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ రివల్యూషనరీ గార్డులు ప్రకటించారు. పైలట్‌ను రక్షించామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన తర్వాత ఇరాన్ మీడియా ఓ వార్తను అందిం చింది. దాని ప్రకారం...కూలిపోయిన యుద్ధ విమానానికి చెందిన పైలట్ కోసం గాలింపు జరుపుతున్న అమెరికా రెస్క్యూ విమానం సీ–130ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ ధ్వంసం చేసింది. ఖతార్ మీడియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. గాలింపు చర్యలు చేపట్టిన విమానాలకు రీఫ్యూయలింగ్ చేయడానికి సీ–130 వచ్చింది. అయితే అందులోని సిబ్బంది ఏమైందీ తెలియలేదు. గాలింపు సమయంలో ఇరాన్ దళాలు అనేక అమెరికా విమానాలను ధ్వంసం చేశాయి. ఈ సందర్భంగా ఇరాన్ దళాలు జరిపిన దాడులలో ఐదుగురు చనిపోయారు. కూల్చివేతకు గురైన వాటిలో సీ–130 విమానంతో పాటు రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు కూడా ఉన్నాయి. **పైలట్‌ను రక్షించాం : ట్రంప్** ఇరాన్‌లో చిక్కుపోయిన రెండో పైలట్‌ను రక్షించామని, ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతనిని గుర్తించారని, ప్రస్తు తం అతను అమెరికా బలగాల రక్షణలో ఉన్నాడని తెలిపా రు. పైలట్‌ను తీసుకొని రావడానికి ప్రపంచంలోనే అత్యం త ప్రాణాంతక ఆయుధాలతో అనేక విమానాలను పంపా మన్నారు. పైలట్ గాయపడినప్పటికీ కోలుకుంటు న్నాడని చెప్పారు. **ఇరాన్ సీనియర్ అధికారులను చంపేశాం** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై జరిపిన దాడులలో ఆ దేశానికి చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు చనిపోయారని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దాడికి సంబంధించి ఒక నిమిషం ఏడు సెకన్ల నిడివి కలిగిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అందులో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో దట్టమైన పొగలు అలము కున్నాయి. అయితే ఈ దాడులు ఎప్పుడు జరిగిందీ ట్రంప్ వెల్లడించలేదు. తమతో ఒప్పందం చేసుకొని, హార్మూజ్ జలసంధిని తెరవని పక్షంలో నరకాన్ని చవిచూడాల్సి ఉంటుందంటూ హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ వీడియోను విడుదల చేయడం గమనార్హం. ఇరాన్ కూడా ఈ దాడులపై ఇంతవరకూ స్పందించలేదు. ఇదిలావుండగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ఇరాన్ కమాండర్ ఖస్సెమ్ సోలైమని బంధువుగా గుర్తించిన ఓ మహిళ శాశ్వత నివాస హోదాను అమెరికా రద్దు చేసింది. సొలైమని బంధువు హమిదెహ్ సొలైమని అఫ్షర్‌ను, ఆమె కుమార్తెను ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించారని, వారిని దేశం నుంచి బయటికి పంపే ప్రయత్నం జరుగుతోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. **కువైట్ చమురు సెక్టార్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి** గల్ఫ్‌లోని కువైట్‌పై ఇరాన్ ఆదివారం విరుచుకు పడింది. షువైఖ్ చమురు సెక్టార్ ప్రాంగణంపై డ్రోన్ దాడి జరిపింది.

# రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు.

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్–1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్–2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్‌వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు. **ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి** కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది.

# నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

**హైదరాబాద్,ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ )::**

హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు. కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది



ప్రభుత్వ భూమి అంటూ చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు. ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు. చెరువులను కాపాడుతున్నానని చెప్పే రేవంత్‌రెడ్డికి నాదర్‌గుల్ భూకబ్జాలు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. ఈ భారీ భూ కుంభకోణం, భూ కబ్జా కంపెనీల వెనుక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబమే ఉందని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొట్టే 'హైడ్రా'కు అధికార పార్టీ నేతల కబ్జాలు, చెరువుల ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి, రైతులను భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. నాదర్‌గుల్ భూములపై సోమవారం ఉదయం వరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకపోతే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అక్కడికి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంగా మార్చేశారని విమర్శించారు.

# భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

(మొదటి పేజీ తరువాయి)

ముడి సరుకుల వ్యయాల మధ్య ప్రయివేట్ వినియోగం క్షీణించడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం బలహీనం కావడం భారతదేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం దృష్ట్యా 2026–27లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు గతంలో 6.8 స్థాయి నుండి తగ్గి 6శాతానికి పరిమితమవుతుందని అంచనావేస్తున్నాం" అని మూడీస్ నివేదిక తెలిపింది."ప్రస్తుతం ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నప్పటికీ.. భౌగోళిక, రాజకీయ ఇబ్బందులు ద్రవ్యోల్బణ అంచనాలను పెరుగుదల దిశగా మళ్లించాయి" అని మూడీస్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 2.4శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2027లో సగటున 4.8శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ద్రవ్యోల్బణ ముప్పు తలెత్తడం, వృద్ధి బలంగా కొనసాగడంతో 2026–27 ఆర్థిక సంవత్సరంలో పాలసీ రేట్లు స్థిరంగా కొసాగవచ్చు లేదా క్రమంగా పెరగవచ్చు అని పేర్కొంది. పెరిగిన చమురు, గ్యాస్, ఎరువల ధరలు నిర్దేశిత సబ్సిడీపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయని, ఫలితంగా బడ్జెట్‌తో పోలిస్తే రాబడి క్షీణతతో పాటు అధిక వ్యయాలకు దారితీయవచ్చని పేర్కొంది.

# జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌కు లేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదని, కానీ జగన్‌ను చూస్తే ఆయనే గుర్తుకొస్తున్నారని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారని పార్థసారథి విమర్శించారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణివల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతిపైన, అమరావతిపైన జగన్‌కు ఎందుకంత కక్ష..? అని ప్రశ్నించారు. జగన్ మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన చెప్పారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అన్నారు.

# విదేశాలకు వెళ్లి వచ్చిన అర్చకులు గర్భగుడిలో పూజలు చేయరాదు.. ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

ఏపీలోని ఆలయాల్లో అర్చకులు నిర్వహించే పూజలకు సంబంధించి హైకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. విదేశాలకు వెళ్లి వచ్చిన అర్చకులు ఆలయ ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి పూజలు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆగమ శాస్త్ర నియమాలు, శృంగేరి శారదా పీఠం మార్గదర్శకాలు, రాష్ట్ర దేవాదాయ శాఖ గతంలో జారీ చేసిన సర్క్యులర్‌ను కఠినంగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. దీనికి సంబంధించి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మార్చి 30న తుది ఉత్తర్వులు ఇచ్చారు.

పిటిషనర్ తరపు న్యాయవాది కేఆర్ శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం అర్చకులకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి లేదని గుర్తుచేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లినా, తిరిగి వచ్చాక గర్భగుడిలో పూజలు చేసే అర్హతను వారు కోల్పోతారని స్పష్టం చేశారు. అలాంటి అర్చకులు కేవలం ఆలయ ప్రాంగణంలో బయట జరిగే వ్రతాలు, ఇతర పూజా కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనవచ్చని వివరించారు. శృంగేరి పీఠం ప్రామాణిక ప్రకారం.. త్రికాల సంధ్యావందనం, వేద అధ్యయనం, గురు ఉపదేశ మంత్ర జపం, కఠినమైన ఆహార నియమాలు పాటిస్తూ ఆధ్యాత్మిక క్రమశిక్షణతో ఉండేవారు మాత్రమే గర్భగుడిలో పూజలకు అర్హులని తెలిపారు. విదేశాలకు వెళ్లి సంప్రదాయాలకు విరుద్ధంగా క్షవరం, జుట్టు కత్తిరించుకున్న వారు కూడా అనర్హులని కోర్టుకు నివేదించారు. ఈ వాదనలపై స్పందించిన దేవాదాయ శాఖ తరపు న్యాయవాది, శృంగేరి పీఠం మార్గదర్శకాలు, శాఖాపరమైన సర్క్యులర్‌ను అనుసరించి నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇకపై రాష్ట్రంలోని ఆలయాల్లో అర్చకుల నియామకాలు, పూజల విషయంలో ఈ నిబంధనలు కీలకం కానున్నాయి.

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు కార్యక్రమ నిర్వహణ చేపట్టే కీలక బాధ్యతలు అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని, ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలచాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు అనుమతులు, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టడం, జులై 10 నుంచి 14వ తేదీ వరకూ పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికల సమర్పణ ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలన్నారు. సాగునీటి సంఘాలు దీనికి చోదక శక్తిగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,697 గ్రామాల్లో భూగర్భ జలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అన్ని చెరువులనూ నింపి భూగర్భ జలమట్టాన్ని కనీసం 1.5 మీటర్ల మేర పెంచటం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. 'నీటిని నిల్వ చేయాలి. పొదుపు చేయాలి. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి. ప్రతి చుక్కనూ సమర్థంగా వినియోగించుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా..:**ఉపగ్రహ చిత్రాల ఆధారంగా శాస్త్రీయంగా చెరువుల మ్యాపింగ్ చేయటంతోపాటు హైడ్రాలజీ మ్యాప్‌ను కూడా విశ్లేషించి అనుసంధాన ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్‌ను తయారు చేయటంతోపాటు వాటర్ ఆడిట్ కూడా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైన మేరకు కాల్వలు, చెరువులు, చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేయాలని, కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ జలాలు మరీ తక్కువగా ఉన్నచోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాలకు సూచించారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా వాగులు, వంకలు, ఇతర నీటి వనరుల్ని అనుసంధానించాలన్నారు. సాగునీటి సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రైతులను, ప్రజల్ని భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

## అనంతపురం జిల్లాలో నేడు సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి నుంచి ఉదయం 10:30 గంటలకు బయలుదేరి 12:10 గంటలకు యాడికి మండలం, వేములపాడు చేరుకుంటారు. 12:30 గంటలకు యాడికి మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. 2:40 గంటలకు వేములపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ పెండేకల్లు రిజర్వాయరు పనులు పరిశీలిస్తారు. దీని తర్వాత 3:40 గంటలకు వేములపాడులో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. తాడిపత్రి నియోజకవర్గ పర్యటన ముగించుకుని రాత్రి 7:35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
సోమవారం 6 ఏప్రిల్ 2026

## గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో

# ర్యాంకులు సాధించడం గర్వకారణం

**-తహాశీల్దార్ జి.సుభద్రమ్మ -ఆల్ ఇండియా చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో 4,5,6,7,8,9వ ర్యాంకులు సాధించిన శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు**

**,ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మ్యాథ్స్, చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో .జాతీయస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన 10వ తరగతి విద్యార్థి ఎస్.అయాజ్ అలీ..**

**అభినందించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంఈఓ-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మి రెడ్డి**









**పాములపాడు ఏప్రిల్ 5 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులోని, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చారు. ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ చాలెంజ్ ఎగ్జామ్స్ లో జాతీయస్థాయిలో 5వ ర్యాంకు సాధించిన సయ్యద్.అయాజ్ ఆలిని తహాసిల్దార్- జి.సుభద్రమ్మ, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్- సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మారెడ్డి లు అభినందించారు. ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా 4వ ర్యాంక్ నుండి 9వ ర్యాంక్ వరకు సాధించి పతకాలు గెలుచుకున్నారు.
ఈ పరీక్షల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని మొత్తం 24 గోల్డ్ మెడల్స్, 13 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 32 మంది విద్యార్థులు 44 జాతీయ స్థాయి పతకాలు సాధించడం విశేషం.
ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ జి.సుభద్రమ్మ,, మండల విద్యా అధికారిణి-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇటువంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు.
కార్పొరేట్ పాఠశాలలతో పోటీగా గ్రామీణ పాఠశాల అయిన శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం అభినందనీయమని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో పతక విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందజేశారు. 10వ తరగతి విద్యార్థిని ఉమాశ్రీ మాథ్స్, సైన్స్, ఇంగ్లీష్‌లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించగా, అనీషా రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకుంది. సయ్యద్.అయాజ్ అలీ మాథ్స్‌లో గోల్డ్ మెడల్, శృతి సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే విష్ణువర్ధన్, ప్రశాంత్, దీక్షిత, వర్షిణి, ఇషాంత్ చంద్ర తదితర విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ దేవిక, శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సన్వర్ ఖాన్, టిడిపి జూపాడుబంగ్లా కన్వీనర్ పుల్లన్న యాదవ్, కల్చరల్ ఇన్‌చార్జ్ షాజహాన్, అకాడమిక్ ఇన్‌చార్జ్ బాలకృష్ణమ్మతో పాటు ఉపాధ్యాయులు సురేంద్ర, నారాయణ, హబీబుల్లా, రామస్వామి, రాణి, పుష్ప, శ్రీలక్ష్మి, చంద్రకళ, గాయత్రి, జయలక్ష్మి, నసీమా తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ పూజ్య జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఘనంగా

**ఓర్వకల్లు ప్రతినిధి ఏప్రిల్05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బాబు జగ్జీవన్ రామ్ (1908-1986) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ దళిత నాయకుడు మరియు అగ్రగణ్య రాజనీతిజ్ఞుడు. 'బాబూజీ'గా పిలవబడే ఆయన, 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా, 1977-79లో ఉప ప్రధానమంత్రిగా పనిచేసి, హరిత విప్లవం, 1971 యుద్ధంలో చురుకైన పాత్ర పోషించారు. నిమ్న వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారు.
బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర: ముఖ్య అంశాలు,జననం & బాల్యం, బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లా చంద్వా గ్రామంలో 1908 ఏప్రిల్ 5న జన్మించారు.
విద్య &రాజకీయ చప్రవేశం: బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. విద్యార్థి దశలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా, కార్మిక ఉద్యమాలతో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు.
స్వాతంత్ర్య ,ఉద్యమం, మహాత్మా గాంధీ పిలుపు మేరకు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారు.
రాజకీయ రికార్డు: 1936 నుండి 1986 వరకు సుమారు 5 దశాబ్దాల పాటు అవిచ్ఛిన్నంగా చట్టసభ సభ్యునిగా ఉండి, అత్యధిక కాలం (30 ఏళ్లు) కేంద్ర మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయనదే.నిర్వహించిన చముఖ్య పదవులు,కార్మిక శాఖ మంత్రి (1946): నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా, కార్మిక సంక్షేమ చట్టాలు (కనీస వేతనాల చట్టం, జూ×) తెచ్చారు.రక్షణ మంత్రి (1971): బంగ్లాదేశ్ విమోచనకు దారితీసిన 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థవంతంగా వ్యవహరించారు.వ్యవసాయ మంత్రి: హరిత విప్లవాన్ని విజయవంతం చేసి, భారతదేశాన్ని ఆహార ఉత్పత్తిలో స్వయంసమృద్ధిగా మార్చారు.ఉప ప్రధానమంత్రి (1977-79): జనతా పార్టీ ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వర్తించారు.సామాజిక సేవ: అంటరానితనానికి వ్యతిరేకంగా, షెడ్యూల్డ్ కులాల (రాజ) సమానత్వం కోసం 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపించారు.
మరణం: జూలై 6, 1986న న్యూఢిల్లీలో మరణించారు. ఆయన స్మారక స్థలాన్ని 'సమతా స్థల్' అని పిలుస్తారు.
మీ మల్లికార్జున్, ఆర్థికవేత్త, జేఎంఐ జాతీయ కార్యవర్గ నిర్వాహకుడు, పీఆర్, ఫిష్‌కాన్ రాష్ట్ర డైరెక్టర్, రాయలసీమ ఇన్‌చార్జ్, ప్రగతిశీల ఆలోచించాడు






## అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి : కర్నూలు ఎంపీ

**బాబు జగ్జీవన్ రామ్ 119వ జన్మదినం వేడుకలు ఘనంగా**



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అణగారిన వర్గాల కోసం దేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు,బాబు జగ్జీవన్‌రామ్ 119 వ జన్మదినం సందర్భంగా నగరంలోని ఆర్.ఎస్ రోడ్డు సర్కిల్ లో గల ఆయన విగ్రహనికి ఎంపీ పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.దేశ నిర్మాణంలో, వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్న ఎంపీ , బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు

## బేతంచర్ల పాత బస్టాండ్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల మండల కేంద్రంలో పాత బస్టాండ్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తీవ్రమైన ఎండలు ఉండడం వలన ప్రజలకు ఉపశమనం కోసం లయన్స్ క్లబ్ సభ్యుడు బండికారి వెంకటయ్య సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు సురా మధు సుధాకర్ రెడ్డి, వలిభాష,జయకృష్ణ,శ్రీకాంత్ వన్నూర్ సాహెబ్, వెంకటేశ్వర రావు, కమల్ భాష, పాల్గొన్నారు.

## వివాహా రిసెప్షన్ కీ హాజరైన మాజీ మంత్రి బుగ్గన



**బేతంచర్ల ప్రతినిధి,**
**ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి తమ్ముడు వైసిపి నాయకులు బుగ్గన బలరామిరెడ్డి కుమారుడు శివ లోహిత్ రెడ్డి బేతంచెర్ల 2 వార్డు కౌన్సిలర్ చింత నాగిరెడ్డికుమార్తె దర్శన వీరి వివాహ రిసెప్షన్ బేతంచెర్ల పట్టణంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగినది. ఈ వివాహా రిసెప్షన్ కీ హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నూతన దంపతులను అక్షింత లు వేసి ఆశీర్వదించారు.ఈ శుభ కార్యక్రమంలో భాగంగా అక్కడికి వచ్చిన బేతంచెర్ల, డోన్ మండలాల నుంచి అశేషంగా వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలను మన ప్రియతమ నాయకుడు,మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖమాత్యులు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అన్నయ్య ఆప్యాయంగా పలకరించి వారందరి క్షేమ సమాచారాలను గురించి అడిగి తెలుసుకొని కలుపుగోలుగా వ్యవహారించారు. ఈ రిసెప్షన్ వేడుకలో మాజీ మంత్రి బుగ్గన తో పాటు డోన్ బేతంచెర్ల ఎంపీపీలు,చైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు,బేతంచెర్ల మండల అయా శాఖల వింగ్ విభాగాల సభ్యులు,మండలంలోని వైసిపినాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఒక విధంగా చెప్పాలంటే ఈ రిసెప్షన్ వేడుక కార్యక్రమం వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మద్దతుదారులతో, అభిమానులతో ఒక అతి పెద్ద పండుగ వాతావరణం తలపించింది

## కర్నూలుఎంపీ నాగరాజును సన్మానించిన మంత్రి సవిత



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజును రాష్ట్ర బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సత్కరించారు.పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు కర్నూలుకు వచ్చిన మంత్రి సవితను ప్రభుత్వ అతిథి గృహంలో ఎంపీ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి కి చట్ట బద్ధత కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసిన ఎంపీ కి మంత్రి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత దేశ ఉపప్రధాని,"బాబు జగ్జీవన్ రామ్" జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని =ా రోడ్డు సర్కిల్‌లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో 26వ వార్డు మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన మద్దయ్య ,పర్ల సుంకన్న,సాయి కృష్ణ,మల్లికార్జున, అశోక్ రెడ్డి,రాజు, శేఖర్, జయన్న తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి,**
**ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజున, పాణ్యం మండలం : గగ్గుటూరు గ్రామంలో మాజీ సర్పంచ్ రామాంజనేయులు కుమారుడు వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం కల్లూరు మండలం : పర్ల గ్రామంలో పోలుకంటి శ్రీరాములు కుమారుడు అనిల్ - రమ్యాల వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాణ్యం మండలం నాయకులు పాణ్యం మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి, భూపనపాడు రామలక్ష్మయ్య, కొనిదేడు మధు సుధన్ రెడ్డి,కొత్తూరు కృష్ణ రెడ్డి,భాస్కర్ రెడ్డి,పిన్నాపురం సత్యాలు,కొత్తూరు నారాయణ స్వామి, శివరామి రెడ్డి, తొగర్చేడు నాగేంద్ర, వడ్డుగండ్ల రాముడు,మద్దూరు సుధాకర్ తదితరులు మరియు కల్లూరు మండలం పర్ల గ్రామ నాయకులు అశోక్ రెడ్డి, భార్గవ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**కర్నూలులో ఘనంగా 119వ జయంతి వేడుకలు- మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు ప్రశంసలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)**
మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలను మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు ప్రశంసించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం, కళావెంకట్రావ్ భవనంలో ఆదివారం నిర్వహించిన ఆయన 119వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
బీహార్ రాష్ట్రంలోని చాంద్వా జిల్లాలో జన్మించిన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా విశేష కృషి చేశారని తెలిపారు. భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాలు సేవలందిస్తూ అనేక కీలక మంత్రిత్వ బాధ్యతలు నిర్వహించి, ఉప ప్రధానిగా కూడా వ్యవహరించిన మహానేతగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాలకు ఆకర్షితుడై, 1930 సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు కూడా ఎదుర్కొన్నారని వివరించారు. ప్రజల పట్ల అపారమైన ప్రేమ, నిస్వార్థ సేవ, పరిపాలనా దక్షతతో జగ్జీవన్ రామ్ తిరుగులేని నాయకుడిగా ఎదిగారని అన్నారు.
ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ముందుగా పార్టీ కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐదు రోడ్ల సర్కిల్‌లో ఉన్న జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డి.వి. సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఎం. శివానంద్, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, డీసీసీ మాజీ కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షుడు డబ్ల్యు. సత్యరాజు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ

**వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో విగ్రహానికి నివాళులు -దళితుల అభ్యున్నతికి ఆయన కృషి చిరస్మరణీయం: ఎస్వీ మోహన్ రెడ్డి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)**
భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి నేతృత్వం వహించారు. కర్నూలు నగరంలోని ఆర్.ఎస్. రోడ్డులో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పార్టీ జిల్లా, కర్నూలు నియోజకవర్గ నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగా నేడు ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, జిల్లా మరియు కర్నూలు నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాటమే ఆయుధంగా ఎదిగిన మహానేత

**వివక్షలపై విజయం జగ్జీవన్ రామ్ జీవితం -రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**





**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
డా.బాబు జగ్జీవన్ రామ్ పోరాటమే ఆయుధంగా ఎదిగిన మహానేత అని,వివక్షలపై విజయం సాధించిన గొప్ప నాయకుడని మంత్రి పయ్యావుల,ఎంపీ అంబికా,అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి పేర్కొన్నారు. నగరంలో భారతదేశ మాజీ ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నగరంలోని సప్తగిరి సర్కిల్, చర్చి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### మార్పుకు కారణమైనటువంటి మహనీయులు

ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మనం అందరం గుర్తు చేసుకోవాల్సింది ఆయన సేవలతో పాటు ఆయన ఇచ్చినటువంటి స్ఫూర్తిని, స్వాతంత్రానికి పూర్వమే ఆ రోజు ఉన్నటువంటి పరిస్థితుల్లో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడం, సమానత్వం కోసం పోరాటం చేయడం, తదనంతరం జాతీయోద్యమంలో పాల్గొనడం, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం, ఆ తర్వాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరడం, మధ్యలో బనారస్ హిందూ యూనివర్సిటీలో చదవడం ఒక చరిత్రాత్మకం అని అన్నారు. మన చుట్టూ పరిస్థితులు ఎట్లా ఉన్నా వాటిని మార్చాలి అనేటువంటి ఒక తపన తాపత్రయం మనిషికి ఉంటే మార్చగలడు అని చూపించడానికి మన కళ్ళ ముందు నిదర్శనంగా కనపడుతున్నాయన్నారు. ఆయన వివిధ శాఖలు నిర్వర్తించారని, రైల్వే, అగ్రికల్చర్, లేబర్ శాఖలు అన్నింటిలోనూ తనదైనటువంటి ముద్రను చూపించినటువంటి వ్యక్తి, దేశ రాజకీయాల్లో ఒక సింబల్ ఆఫ్ ఈక్వాలిటీగా, సమానత్వానికి ప్రతీకగా నిలిచినటువంటి వ్యక్తిగా ఎప్పటికీ కూడా గుర్తుంటారనీ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పి కోరుకుంటూ ఈరోజు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అన్ని ప్రాంతాల్లోనూ కూడా చేయడం జరుగుతిన్నదన్నారు. ఈ కొత్త జనరేషన్ కూడా నాటి పరిస్థితుల్ని, మార్పుకు కారణమైనటువంటి ఈ మహనీయులను మనం గుర్తుచేసుకోవాలన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఒక ప్రముఖమైన వ్యక్తిగా, దేశ ఉప ప్రధానిగా పనిచేసి భారతదేశంలో బడుగు బలహీన వర్గాల వారి యొక్క ఆశాజ్యోతిగా వెలిగొందినటువంటి బాబు జగ్జీవన్ రామ్ గారి యొక్క జయంతి సందర్భంగా మనమందరం కూడా వారు చూపించినటువంటి మార్గంలో నడవాలన్నారు. ఎందుకంటే ప్రముఖ స్వాతంత్ర సమరయోధులుగానే కాకుండా అనేకమైనటువంటి కేంద్ర మంత్రిత్వ శాఖల్లో పనిచేసిన వ్యక్తి, అతి పెద్ద స్థాయిలో పనిచేసి దళితులకు ఒక ముఖ్య నాయకుడిగా ఎదగడమే కాకుండా భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరు గర్వ పడేలా తలమానికంగా ఉన్నటువంటి నాయకుడు అని కొనియాడారు. భారతదేశంలోని అత్యంత మారుమూల ప్రాంతం బీహార్ లో జన్మించినటువంటి వ్యక్తిగా ఉన్నత ప్రమాణాలతోటి జీవన విధానాన్ని కొనసాగిస్తూ అందరికీ కూడా ఆశాజ్యోతిగా ఉన్నటువంటి వారి యొక్క జయంతిని ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని వారు తెలిపారు. అంతకు మునుపు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి తదితర నాయకులు, సంఘాల వారు డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు అనధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 05 రిపబ్లిక్ న్యూస్** దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీ యందు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ చిన్న రెడ్డప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకుడు నరసింహులు ప్రసంగిస్తూ భారతావని భగవద్గీతగా భావించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆనాడు పార్లమెంటులో ఆమోదం తెలిపేందుకు శక్తివంచన లేకుండా పోరాడిన జగజ్జీవన్ రామ్ ఈనాటి రాజకీయ నేతలకు ఆదర్శమన్నారు అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల ఎంఆర్పిఎస్ నాయకులు గోవిందయ్య,సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, రెడ్డప్ప, నాగరాజా ,నరసింహులు, ఎస్ రెడ్డప్ప,వైసిపి ఎస్సీ సెల్ నాయకులు బ్యాంకు రెడ్డప్ప, శేషాద్రి, బస్టాండ్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండలో పెరిగిన భక్తుల రద్దీ





**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 05 రిపబ్లిక్ న్యూస్**
ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది.ఆదివారం రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పదో తరగతి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో కర్ణాటక తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో యాత్రికులు తరలిరావడంతో బోయకొండ భక్త జనసంద్రమైంది. కొండపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్లు భక్తులతో కిటకిటలాడాయి.క్యూలైన్లలో మంచినీటి వసతి పెద్ద భోగం, చిన్న భోగం వద్ద భక్తుల సౌకర్యాలను ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ, అధికార సిబ్బంది పర్యవేక్షించారు.

## బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా

**ఎర్రారం దేవదాస్ బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**



**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 5( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో ఎర్రారం దేవదాస్ బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, బాబు జాగ్జీవన్ రామ్ గారు భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎర్రారం దేవదాస్ గారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఆయన జీవితం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బహుజన నాయకులు నాయకులు, యువకులు, మరియు విద్యార్థులు పాల్గొని మహనీయుని సేవలను స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ వేడుకలను విజయవంతం చేసినందుకు అభినందించారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : డాక్టర్ వేణుగోపాల్

**జిల్లా స్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీలు ప్రారంభం**

**క్రీడలతో ఫిట్‌నెస్, స్నేహభావం పెరుగుతాయని సూచనలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సమానంగా రాణించినప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మరియు టీడీపీ రాష్ట్ర నాయకుడు నాగేశ్వర యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీలను జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు యాదవ్‌తో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన క్రీడలో సాధన చేసి శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు.అనంతరం నాగేశ్వర యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే వారు తమ లక్ష్యాలను సాధించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ సంఘం కార్యదర్శి రమణ, సుబ్బయ్య, మణికంఠ, పుల్లయ్య, కళ్యాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నేరాలకు స్వస్తి పలకాలని పోలీసుల హెచ్చరిక

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచనలు -ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కర్నూలు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులు మరియు చెడు నడత కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సంబంధిత వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాలకు చెక్ పెట్టడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# గుడికట్ల పూజారులకు త్వరలో గౌరవ వేతనాలు: మంత్రి సవిత

**ఆలయ నిర్వహణకు నిధులు  కురబల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబాటు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత గుడికట్ల పూజారులకు త్వరలో గౌరవ వేతనాలు అందజేస్తామని ప్రకటించారు. ఆలయాల నిర్వహణకు కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించినట్లు వెల్లడించారు.
ఆదివారం కర్నూలులో జరిగిన కురబల ఆత్మీయ సమావేశంలో ఎంపీ బత్తిపాటి నాగరాజుతో కలిసి పాల్గొన్న మంత్రి సవిత, కురబల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని, కురబలు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని పిలుపునిచ్చారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురబలకు తగిన ప్రాధాన్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురబలు జిల్లా, మండల స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడమే కాకుండా, శాశ్వత జీవో జారీ చేసినట్లు మంత్రి సవిత గుర్తుచేశారు. కురబల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కురబ రాష్ట్ర సంక్షేమ సంఘానికి కొత్త కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్.కే. మల్లికార్జున, గౌరవ అధ్యక్షుడిగా తట్టే అర్జునరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రెడ్డి ప్రసాద్ సహా పలువురు నాయకులను ఎన్నుకున్నారు.
కార్యక్రమం అనంతరం మంత్రి సవితను కురబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పతో పాటు జిల్లాకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా ముగిసేలా సమిష్టిగా కృషి చేద్దాం

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్**






**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 05, యాడికి, అనంతపురం**
రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సోమవారం జిల్లాలోని యాడికి మండలంలో పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు ఆదివారం యాడికిలోని టిటిడి కళ్యాణ మండపంలో బందోబస్తులో పాల్గొననున్న పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు

**కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటుకు తగిన చర్యలు**

యాడికి మండలం వేములపాడు గ్రామంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ తో మొదలు సీఎం పర్యటించే యాడికి మార్కెట్ యార్డు సభా ప్రాంగణం, సభా వేదిక, వీవీఐపీ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, మీడియా గ్యాలరీ, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను, పెండేకల్లు రిజర్వాయర్ తీర ప్రాంతంలో ఎస్పీ స్వయంగా పరిశీలించి, కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ అమలు చేయడం, ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలకు ముందస్తుగా తెలియజేయడంతో పాటు వాహన రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్, ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణిదీప్, పలువురు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలిద-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**యాడికిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర రిహాబిలిటేషన్ , రీ సెటిల్మెంట్ డైరెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**



**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాడికి మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో.. సీఎం పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి నీటి భద్రత - సాగునీటి సంఘాల భద్రత పేరుతో నీటి సంరక్షణ 100 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సంబంధిత కార్యక్రమాల ఏర్పాట్లను రాష్ట్ర రిహాబిలిటేషన్ , రీ సెటిల్మెంట్ డైరెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా యాడికి మండలం వేములపాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో, యాడికి మార్కెట్ యార్డులో, పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద పలు కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా హెలిప్యాడ్ లో హెలిప్యాడ్ సిద్ధంకాగా, పార్కింగ్, క్యాడర్ మీటింగ్ కోసం ఏర్పాట్లు వెంటనే పూర్తి కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాడికి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న ప్రజావేదిక వద్ద సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, బ్యారికేడింగ్, మెటీరియల్ సప్లయి, కుర్చీల ఏర్పాటు, దయాస్ ప్లానింగ్, మినిట్ టు మినిట్ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండేకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద అన్ని రకాలుగా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ - ఆర్వైఎస్ఎస్ (రైతుకు సాధికార సంస్థ) వారి పిడిఎంఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) కింద బీడు భూములను పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా చేపట్టే ప్రకృతి వ్యవసాయం, డ్వామా పరిధిలో ఎన్ఆర్ఈజీఏ కింద బౌండరీ ట్రెంచ్ లు, ఏపీఎంఐపి కింద డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. సీఎం పర్యటన కోసం వేగవంతంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓలు వసంతబాబు, ఆర్బిఎస్కె శ్రీనివాస్, ఎస్డీసి రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎల్డివో విజయలక్ష్మి, డిపిఓ మరియు జడ్పి సిఈఓ నాగరాజు నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మండల ఎంపిపి రంగయ్య, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ఫ్యాప్టో ఉద్యమం వేగం

**జిల్లా విద్యాధికారికి ధర్నా నోటీస్ అందజేత**

**ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జిలతో విధులు**

**ఏప్రిల్ 9న మూల్యాంకనం కేంద్రంలో ధర్నా, 25-27 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)**రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఆర్థిక మరియు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో పిలుపు మేరకు కర్నూలులో ఉద్యమం ముమ్మరమైంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా ఫ్యాప్టో నాయకులు నేడు జిల్లా విద్యాధికారి సుధాకర్ కి ధర్నా నోటీస్ అందజేశారు.
పదవ తరగతి మూల్యాంకనం కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాప్టో కో-చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మలి దశ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి విద్యాశాఖ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
రేపటి నుండి ప్రారంభమయ్యే మూల్యాంకనం విధుల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరవుతారని తెలిపారు. అలాగే ఏప్రిల్ 9న మూల్యాంకనం కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవా లాల్ నాయక్, సెక్రటరీ జనరల్ భాస్కర్ వెల్లడించారు.
ఇదే సందర్భంలో, ఈ నెల 25, 26, 27 తేదీలలో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ ఇస్మాయిల్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవా లాల్ నాయక్, సెక్రటరీ జనరల్ భాస్కర్, ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ ఇస్మాయిల్, నవీన్ పాటిల్ (యూటీఎఫ్), జనార్దన్, సుంకన్న (ఎస్టీయూ), యోగీశ్వరుడు (ఏపీటీఎఫ్-257), వెంకట శేషయ్య (ఏపీటీఎఫ్-1938), నాగార్జున (ఆప్టా), నారాయణ (హెచ్ఎంఏ) తదితరులు పాల్గొన్నారు.


# స్నాతకోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**హాజర్ కానున్న రాష్ట్ర  గవర్నర్ -వి.సి. సుదర్శన్ రావు వెల్లడి**



**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం జేఎన్టీయూ 15వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హెచ్ సుదర్శన్ రావు వెల్లడించారు. ఆదివారం ఉదయం జేఎన్టీయూ ఆర్యభట్ట ఆడిటోరియంలో జరిగిన పత్రికా విలేఖరుల కార్యక్రమంలో ఆయన పలు విషయాలను తెలిపారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ఆడిటోరియంలో అత్యంత వైభవముగా ఎంతో ప్రతిష్టాత్మకంగా స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఇప్పటికే విశ్వవిద్యాలయంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే ఈ వేడుకల్లో ప్రముఖ విద్యా వేత్త డా. టెస్సీ థామస్ ఫార్మర్ డైరెక్టర్ జనరల్ (ఏరోనాటికల్ సిస్టం) డి ఆర్ డి ఓ, ఎన్ ఐ సి హెచ్ ఈ యూనివర్సిటీ కన్యాకుమారి తమిళనాడు గౌరవ అతిథిగా, స్నాతకోత్సవ వక్తగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యూనివర్సిటీ టాపర్లకు గౌరవ ఛాన్సర్ చేతుల మీదుగా 45 బంగారు పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు పి హెచ్.డి పట్టాలు, అర్హులైన స్కాలర్లకు డిగ్రీ సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారన్నారు. 130 మంది పైగా విద్యార్థులకు జేఎన్టీయూఏ అనుబంధ స్వయం ప్రతిపత్తి, ప్రభుత్వ కళాశాలలో నుండి 40,782 మంది అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అధికారికంగా పట్టాలను ప్రధానం చేయనున్నట్లు వైస్ ఛాన్సర్ తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో యూనివర్సిటీ సాధించిన ప్రగతి పరిశోధనలు, ర్యాంకింగ్ వివరాలను గౌరవ వైస్ ఛాన్సర్ హెచ్ సుదర్శన్ రావు వార్షిక నివేదికను సమర్పించడం జరుగుతుంది. బంగారు పతక గ్రహీతలు, పీహెచ్డీ పట్టాదారులు ఉదయం 8.30 గంటలకు నిర్ణీత దుస్తులతో వేదిక వద్దకు చేరుకోవాలని అనంతరం రిహాల్సల్స్ లో పాల్గొనాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో 12 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు ఆడిటోరియంలోకి ప్రవేశం ఉండదని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఆడిటోరియంలోకి ఆహ్వాన పత్రిక లేదా ఎంట్రీ పాస్ ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని భద్రత దృశ్య సెల్ఫోన్లో కెమెరాలు అనుమతించబడమని స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రత్యేకంగా యూనివర్సిటీ అధికారిక యూట్యూబ్ ఛానల్ , వెబ్సైట్( **jntua.ac.in)(https://www.jntua.ac.n)** ద్వారా ప్రత్యక్షంగా వీక్షించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రొఫెసర్ దేవన్న, డైరెక్టర్ ఆఫ్ ఎమ్మెల్యేషన్స్ నాగ ప్రసాద్, డి ఎ పి ప్రొఫెసర్ ఎస్. వి. సత్యనారాయణ, పి ఆర్ ఓ ప్రొఫెసర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గుత్తి ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
గుత్తి పట్టణంలోని వైయస్సార్ సిపి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఆదివారం తన స్వగృహం నందు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు అభిమానుల నడుమ కేక్ కట్ చేసి శాలువాలు సత్కరించి పూలమాలవేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గుత్తి ప్రధాన కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, రాఘవేందర్రెడ్డి, రాజేష్ రెడ్డి, అభి రాజు, ఆనంద్, రవి,షేక్, మహబూబ్ ,షఫీ,రవి, భాష, బండల రామాంజనేయులు, పాల్గొన్నారు



# సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన

# మహనీయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్

## వారి సేవలు భావితరాలకు స్ఫూర్తి -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి













**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 5)**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.

ఆదివారం ఆయన 119వ జయంతి సందర్భంగా కర్నూలులోని ఆర్.ఎస్. కూడలి వద్ద ఉన్న విగ్రహానికి జిల్లా కలెక్టర్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించిన డా. జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే వివక్షకు వ్యతిరేకంగా నిలబడి, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించారని చెప్పారు.

మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రేరణ పొందిన ఆయన, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రివర్గంలో వ్యవసాయం, రక్షణ, కార్మిక శాఖల వంటి కీలక విభాగాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ దేశాభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారు.

1946 నుండి 1979 వరకు పలు ముఖ్య పదవుల్లో సేవలందించిన ఆయన, 1977లో ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. కార్మికుల సంక్షేమం, పేద ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, సమాన అవకాశాల కల్పనలో ఆయన చేసిన కృషి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందింది.

డా. జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకమని, సమాజానికి సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన బోధించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సామాజిక సంక్షేమ చర్యలు విద్యార్థుల అభ్యున్నతికి కట్టుబాటు

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్య, వసతి, ఆరోగ్య సదుపాయాల మెరుగుదలకు సమగ్ర చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

29 ప్రీ-మెట్రిక్ వసతి గృహాల్లో 5165 మంది

8 కళాశాల వసతి గృహాల్లో 1403 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు

విద్యార్థులకు నోటుబుక్స్, బెడ్‌షీట్లు, పాత్రలు, పౌష్టికాహారం, మిల్లెట్ ఆధారిత ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. వసతి గృహాల మరమ్మత్తులు, టాయిలెట్లు, మస్కిటో మెష్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

గత విద్యా సంవత్సరంలో

పదో తరగతి ఉత్తీర్ణత: 97.91%

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత: 92.36%

ఈ సంవత్సరం 100% ఫలితాల లక్ష్యంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్కాలర్‌షిప్‌ల ద్వారా కోట్ల రూపాయలు విద్యార్థుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందని, "తల్లికి వందనం" పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

169 మంది ఎస్సీ అభ్యర్థులకు ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ అందించగా, 32 మంది అభ్యర్థులు కాల్ లెటర్స్ సాధించారని వెల్లడించారు. అదేవిధంగా గూడూరు బాలికల, కంబాలపాడు బాలుర వసతి గృహాల నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు విడుదలై పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు

డా. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన హాస్టల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, డీఎస్పీ మహబూబ్ బాషా, ఏపీ డబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నాగముని, డివిఎంసి సభ్యులు, ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలోని 29వ వార్డులో ఉద్యోగ నగర్ కస్తూరి నగర్ ఏరియాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) డిమాండ్

### కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు డిమాండ్





**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 05,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారం రోజున, 29వ వార్డులోచిన్న సుంకన్న కాలనీ ఉద్యోగ నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు మాట్లాడుతూ మనకర్నూలు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్29వ వార్డ్ లో చిన్న సుంకన్న కాలనీ ఉద్యోగ నగర్ కాలని ల లో ఇంటి నెంబర్ 81-243-581బి238/సూ1 నెంబర్ సీరియల్ లోసుమారు 500కుటుంబాలు ఉన్నాయి అందులో భాగంగానే ఇక్కడ సుమారు 1000 మంది ఉన్నారని వీరందరూ ఇంటి పన్ను నీటి పన్ను సక్రమంగా చెల్లిస్తున్నా వారిలో ఉన్నారని విరు నివసిస్తున్న ఉద్యోగ నగర్ కాలనీలో పార్కు స్థలం ఉంది అందులో ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారని ఈ ట్రాన్స్ఫర్ దగ్గర ప్రహరీగోడ లేనందువలన చిన్న పిల్లలుకు ఏదన్నా పని మీద బయటకి పోతున్నప్పుడు వస్తున్నప్పుడుతెలిసి తెలియక వర్షం వచ్చినప్పుడు చాలా నష్టం ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇక్కడ నివసించే చిన్నపిల్లలకు ప్రజలకు కరెంటు ట్రాన్స్ఫారం దగ్గర అపాయం జరగకుండా రక్షణ కోసం ప్రహరీ గోడ నిర్మించా లని అలాగేఉద్యోగ నగర్ పార్కులో పిచ్చి మొక్కలు ఉన్నందువలన ఇక్కడ విషపూరితమైన పాములు నివసిస్తున్నాయి అలాగే వర్షం వచ్చినప్పుడు మురుగునీరు వర్షం నీరు కలిసి నిలబడుతుంది అప్పుడు దోమలు ఈగలు క్రిమి కీటకాలు చేరి ఇక్కడి ప్రజలకు డెంగు మలేరియా స్కిన్ జబ్బులు రావడానికి కారణం అవుతుంది కనుక ఈ పార్కులో పిచ్చి మొక్కలు ను తొలగించి పార్కును నీటుగా ఏర్పాటు చేసి పార్కు చుట్టూ ప్రహరీ గోడ కట్టించి పిల్లలు ఆడుకునే విధంగా మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి కాలనీవాసులను కలుపుకొని ధర్నా నిర్వహించడం జరుగుతుందని దంభోళం,శ్రీనివాసరావు అన్నారు,ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎసత్యమ్మ మహేష్ ఎ సుజాత రఫిక్ భాష ఇబ్రహీం రమాదేవి మొదలగు వారు పాల్గొన్నారు

# కడప జిల్లాలో కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు... తప్పిన పెను ప్రమాదం



వైఎస్ఆర్ కడప జిల్లాలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఓ ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగగా, డ్రైవర్ వేగంగా స్పందించడంతో అందులో ఉన్న 21 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లి సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 21 మంది ప్రయాణికులతో వేంపల్లి నుంచి కదిరికి బయలుదేరింది. వీరన్నగట్టుపల్లి వద్దకు రాగానే, రోడ్డుకు అడ్డంగా తక్కువ ఎత్తులో వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు బస్సు పైభాగానికి తగిలాయి. దీంతో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. బస్సు లోపల పొగలు, మంటలు గమనించిన ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. ప్రయాణికులందరినీ హుటాహుటిన కిందకు దించారు. వారు దిగిన కొద్దిసేపటికే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే, అప్పటికే బస్సు కాలి బూడిదైంది. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడటమే ఈ దుర్ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనపై వేంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పుట్టినరోజు





**హత్నూర :05 ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్)**

హత్నూర మండలం కొన్యాల గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ముద్దుబిడ్డ శాసనసభ్యులు పేదల పెన్నిటి మన సునీతమ్మ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు భగవాన్ రెడ్డి గారి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. తాను మాట్లాడుతూ మన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేసిన పనులు మరువలేనివి మినిస్టర్ గా ఉన్నప్పుడు ఎన్నో పనులు మన నియోజకవర్గానికి చేసి పెట్టారు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఎప్పుడు మా నియోజకవర్గానికి నిధులు ఇవ్వండి మా ఘనపూర్



ఆనకట్టుకు నీళ్లు కావాలి అని ప్రజల కోసమే అసెంబ్లీలో కూడా మాట్లాడుతూ ప్రజలలో ఉంటూ ప్రజల దీవెనలు పొంది మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి వచ్చిన మన ముద్దుబిడ్డ సునీత లక్ష్మారెడ్డి గారి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పాలంచ సుధాకర్ మరియు ఎల్లన్న గారి శ్రీకాంత్ రెడ్డి, గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు పోచయ్య,మరియు మాజీ సర్పంచ్ అనంతరావు, జుట్టు వెంకటేశం, ఏర్పుల యేసయ్య, కంది ప్రభు, పాల్వంచ రాజీవ్ గాంధీ , మరియు సురేష్ ఏర్పుల, కర్రోళ్ల గంగారం, గొల్ల నర్సింలు, కర్రోళ్ల యాదయ్య, మరియు వార్డ్ మెంబర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

### అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ



భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



# దూసుకెళుతున్న 'బైకర్'...

## థియేటర్‌లో స్క్రీన్ కు సాష్టాంగ ప్రమాణం చేసిన శర్వా...

యంగ్ హీరో శర్వానంద్ తన తాజా చిత్రం 'బైకర్'కు లభిస్తున్న ఆదరణ చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్‌తో ఆనందంలో మునిగిపోయిన ఆయన, థియేటర్‌లోని వెండితెరకు సాష్టాంగ నమస్కారం చేసి తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, శర్వానంద్ హీరోగా, సీనియర్ నటుడు డా. రాజశేఖర్ కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం ఏప్రిల్ 3న విడుదలైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాకు తొలి షో నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లోని మూసాపేట శ్రీరాములు థియేటర్‌లో అభిమానులతో కలిసి సినిమాను వీక్షించింది.

హౌస్‌ఫుల్ థియేటర్‌లో ప్రేక్షకుల కేరింతలు, స్పందన చూసిన శర్వానంద్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సినిమా పూర్తయిన అనంతరం, స్క్రీన్ ముందుకు వెళ్లి సాష్టాంగపడ్డారు. తన కెరీర్‌కు జీవం పోసిన సినిమాకు, దానిని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఈ విధంగా ఆయన గౌరవం తెలిపారు. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం కోసం శర్వానంద్ దాదాపు 22 కిలోల బరువు తగ్గడం గమనార్హం. ఇది తన కెరీర్‌లోనే ఉత్తమ చిత్రమని ఆయన ఇటీవల పేర్కొన్నారు.




# 'రణబాలి'లో జయమ్మగా రష్మిక..

## బర్త్‌డే వేళ అదిరిపోయే అప్‌డేట్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇచ్చారు. ఆమె నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వరుస అప్‌డేట్లు వస్తుండగా, విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి వచ్చిన పోస్టర్, స్పెషల్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్ర బృందం ఒక ప్రత్యేకమైన పోస్టర్, మేకింగ్ వీడియోను విడుదల చేసింది.

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరించడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

ఇప్పటికే 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్నమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యన్, ఈసారి ఒక పవర్‌ఫుల్ పీరియాడిక్ కథతో రాబోతున్నారు. పుట్టినరోజున 'జయమ్మ'గా రష్మిక అప్‌డేట్ రావడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.



# ట్రాక్ మార్చిన మెగా మేనల్లుడు !

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ కెరీర్ గ్రాఫ్‌ను మరింత మెరుగు పరుచుకునే పనిలో పడ్డాడు. ఒకప్పుడు కేవలం కమర్షియల్ మాస్ మసాలా చిత్రాలకే పరిమితమైనా? తాజాగా రూట్ మార్చి కంటెంట్ ఈజ్ కింగ్ అనే సూత్రాన్ని పాటిస్తున్నాడు. రొటీన్ మాస్ కథలను పక్కన పెట్టి వైవిధ్యమైన స్క్రిప్టులను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నాడు. ఈ మార్పు ఆయన కెరీర్‌లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని చెప్పొచ్చు.-విరూపాక్ష- వంటి మిస్టిక్ థ్రిల్లర్ చిత్రంతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న తర్వాత సాయి తేజ్ ఆలోచనా విధానంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.ాశ్రీంశీ =ఖుం - అంచనాలు ఇమేజ్‌ను వదిలి స్టార్లు బయటకు రావాలి ాంజవతీఅంవఎవత్ కేవలం స్టార్ డైరెక్టర్ల వెంట పడకుండా కొత్త ఆలోచనలు , ట్రెండింగ్ కాన్సెప్ట్‌ల తో అప్ డేట్ గా ఉన్న యువ దర్శకులను ప్రోత్సహిస్తున్నాడు. ప్రతిభ ఉన్న వారిని గుర్తించి వారికి అవకాశం కల్పిస్తూనే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. ప్రస్తుతం ఆయన కమిట్ అయిన ప్రాజెక్టులను చూస్తే? అవన్నీ విభిన్నమైన జోనర్లకు చెందినవే. ప్రస్తుతం రోహిత్ కె.పి దర్శకత్వంలో నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా -సంబరాల ఏటిగట్టు- పై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదురోహిత్ కొత్త దర్శకుడైనా? తేజ్ ఎంతో కాన్ఫిడెండ్ గా ముందుకెళు న్నాడు. పక్కా హిట్ ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తాజా -క- సుజిత్-సందీప్ ద్వయంతో మరో కొత్త ప్రాజెక్ట్ లాక్ చేసిన సంగతి తెలిసిందే. యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకందని శక్తులు అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ తో ఒక్కసారిగా ఆసక్తిని పెంచేసాడు. పురాణాలు, వైజ్ఞానిక కల్పన మేళవిస్తూ గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచడానికి సిద్ధమవుతున్నాడు. దీంతో సాయితేజ్ ఎంతగా అప్ డేట్ అయ్యాడు? అన్నది మరోసారి ప్రూవ్‌అయింది. టెక్నాలజీ , ట్రెండింగ్ అంశాలను కథలో జోడించే దర్శకులకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడుసినిమా మేకింగ్‌లో వస్తోన్న మార్పులను గమనిస్తూ గ్లోబల్ ఆడియన్స్‌కు సైతం రీచ్ అయ్యేలా తన చిత్రాలను ప్లాన్ చేసుకుంటున్నాడు. కేవలం ఫైట్లు, పాటలు మాత్రమే కాకుండా ప్రేక్షకులను సీటు అంచున కూర్చోబెట్టే స్క్రీన్ ప్లే ఉన్న కథలకే మొగ్గు చూపుతున్నాడు. దీంతో తేజ్ మార్కెట్ వాల్యూ కూడా గణనీయంగా పెరుగుతోంది. కేవలం నటనకే పరిమితం కాకుండా ప్రొడక్షన్ వాల్యూస్ , టెక్నికల్ అంశాల పట్ల కూడా సాయి తేజ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడు. తన సినిమాల్లో పనిచేసే సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా ఆయన జోక్యం చేసుకుంటూ అవుట్‌పుట్ అత్యుత్తమంగా వచ్చేలా చూసుకుంటున్నాడు. -సంబరాల ఏటిగట్టు- భారీ వసూళ్ల టార్గెట్ గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రేమకు ఇన్సూరెన్స్..

## ఆసక్తి రేపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ట్రైలర్




'లవ్ టుడే' చిత్రంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తాజాగా విడుదల చేశారు. ప్రేమకు కూడా ఇన్సూరెన్స్ ఉంటే ఎలా ఉంటుందనే వినూత్నమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది.2040 నాటి భవిష్యత్ ప్రపంచంలో ఈ కథ నడుస్తుంది. ఎవరు ఎవరితో కలిస్తే బాగుంటుందో తేల్చేందుకు ఎస్.జె. సూర్య 'హ×ఖ' అనే ఒక యాప్‌ను సృష్టిస్తారు. ఈ యాప్ కారణంగా ప్రేమలో విఫలమైన ఓ యువకుడి (ప్రదీప్ రంగనాథన్) కథే ఈ సినిమా. సోషల్ మీడియా పిచ్చితో ఉండే 'ధీమా' పాత్రలో కృతి శెట్టి, ఆమెను ప్రేమించే 'వైబ్ వాసు'గా ప్రదీప్ కనిపించారు.ట్రైలర్‌లో ప్రదీప్ రంగనాథన్ తనదైన ఎనర్జిటిక్ నటనతో ఆకట్టుకున్నాడు. "ఇప్పుడు ఒక యాప్ ఒప్పుకోలేదని బ్రేకప్ చెప్తున్నారా?" అంటూ అతను చెప్పే డైలాగ్ నేటి తరం ప్రేమ సంబంధాలపై సెటైర్‌గా ఉంది. "ఒక హార్ట్ చేయగలిగేది ఏ యాప్ చేయలేదని ప్రూవ్ చేస్తా" అనే డైలాగ్‌తో సినిమా ఉద్దేశాన్ని తెలియజేశాడు. ప్రదీప్, కృతి శెట్టిల మధ్య కెమిస్ట్రీ కొత్తగా ఆకట్టుకుంది.దర్శకుడు విఘ్నేష్ శివన్ ఎంచుకున్న ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్, ఎస్.జె. సూర్య నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు తెలుస్తోంది. అనిరుధ్ రవిచందర్ అందించిన నేపథ్య సంగీతం, రవి వర్మన్ కెమెరా పనితనం ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.

## కయాదు లోహర్, టొవినో థామస్ 'పళ్లిచట్టంబి' ట్రైలర్ రిలీజ్

మలయాళ హీరో టొవినో థామస్, యంగ్ బ్యూటీ కయాదు లోహర్ జంటగా నటించిన పిరియాడిక్ డ్రామా పళ్లిచట్టంబి. 1950లో కేరళలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. నౌఫల్, బ్రిజీష్, చాణక్య, చైతన్య, చరణ్ నిర్మించిన ఈ మూవీ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. డీజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 10న మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.



# మేఘాంశ్ శ్రీహరి కొత్త సినిమా 'ఆస్మాన్'.. ఘనంగా ప్రారంభం

విలక్షణ నటుడు స్వర్గీయ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా 'ఆస్మాన్' అనే కొత్త చిత్రం శనివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ క్లింకార సెల్యులాయిడ్స్ పతాకంపై వెంకటేష్ కొండారు, శ్రీకాంత్ మన్నెం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ నందన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యువ కథానాయకులు సాయి దుర్గ తేజ్, సందీప్ కిషన్, విష్వక్సేన్, నార్నె నితిన్, రోషన్ కనకాల, తిరువీర్, నటి/నిర్మాత నిహారిక కొణిదెల ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.ముహూర్తపు సన్నివేశానికి సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టగా, సందీప్ కిషన్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిహారిక కొణిదెల చిత్ర యూనిట్‌కు స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ.. తన సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన సాయి తేజ్, సందీప్ కిషన్, నిహారిక సహా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు రామ్ నందన్ అద్భుతమైన కథ చెప్పారని, ఈ చిత్రంతో తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

దర్శకుడు రామ్ నందన్ మాట్లాడుతూ.. "తెలుగులో 'ఆస్మాన్' నా తొలి చిత్రం. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు



ధన్యవాదాలు. ఇది ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తి చేస్తాం" అని వివరించారు.

నిర్మాత వెంకటేశ్ కొండారు మాట్లాడుతూ.. "మూడేళ్లుగా మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాం. దివంగత కోడి రామకృష్ణ గారి శిష్యుడైన రామ్ నందన్ ఏడాది క్రితం ఈ కథ చెప్పారు. ఆయన గతంలో అరబిక్ సినిమాకు కూడా దర్శకత్వం వహించారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కథకు మేఘాంశ్ సరిగ్గా సరిపోతారని భావించాం. మే నెల నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం" అని తెలిపారు.

మరో నిర్మాత శ్రీకాంత్ మన్నెం మాట్లాడుతూ.. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తుండగా, షోయబ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**

**యువత బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల, బ్యూరోఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):** దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి ఆయన విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావలి ఆల్ఫోన్స్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పూర్వం సమాజంలో ఉన్న అసమానతలను గుర్తుచేసుకుంటూ, మానవ గౌరవాన్ని కాపాడేందుకు జరిగిన మార్పులు ఎంతో కీలకమని చెప్పారు. ఒకప్పుడు మనుషులే మలమూత్రాలను మోసే పరిస్థితులు ఉండేవని, అలాంటి దృశ్యాలు ఎంతో బాధ కలిగించేవని గుర్తు చేసుకున్నారు. అప్పటి పరిస్థితుల్లో సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టిన నేతల్లో ఎన్టీ రామారావు ఒకరని మంత్రి కొనియాడారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ అంశాలపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థను గౌరవించాల్సిన బాధ్యత అందరిదేనని, అయితే బాధిత వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన వ్యక్తి అని, కానీ కొన్ని పరిస్థితుల వల్ల ఆ అవకాశం కోల్పోయారని అభిప్రాయపడ్డారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి, సుస్థిర వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధిని పెంచాలని తెలిపారు. హరిత విప్లవానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుచేశారు. భారతరత్నకు డిమాండ్ బాబు జగ్జీవన్ రామ్ మరియు ఎన్టీ రామారావుకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందుకు సంబంధించిన ఉద్యమాన్ని కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అట్టడుగున ఉన్న వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో కార్మిక చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ, చట్టాల సహాయంతో సాధారణ వ్యక్తి కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, దీనికి బాబూజీ జీవితం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం వివిధ లేబర్ యూనియన్లు సమస్యల పరిష్కారంలో ఐక్యతతో ముందుకు రావడానికి కార్మిక చట్టాలే పునాది అని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం మరియు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా జీడీపీ వృద్ధి సాధ్యమవుతుందని, సుస్థిర వ్యవసాయం దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అభివృద్ధికి బాబూజీ హయాంలో జరిగిన హరిత విప్లవం పునాది వేసిందని, ఆ అవగాహనను మరింతగా విస్తరించుకోవాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకుంటూ, 1971 ఇండో–పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్మరణీయమని, అలాగే రైల్వే శాఖా మంత్రిగా మరియు ఉప ప్రధానమంత్రిగా కూడా ఆయన విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. పుస్తక పఠనం, అనుభవజ్ఞులతో సంభాషణ మరియు పరిసరాల పట్ల అవగాహన ద్వారా ఆయన జ్ఞానాన్ని పెంపొందించుకుని అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలన్నది ఆయన ఆకాంక్ష అని గుర్తుచేశారు. జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ఆటంకాలను అధిగమించే ధైర్యం మరియు పట్టుదల ఉంటే ఎవరికైనా ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగస్వామి, ఏ. చిన్న వెంకట సుబ్బయ్య, దండు వీరయ్య, ఎన్. లక్ష్మన్న, బి. బెనర్జీ, ఎస్. జీవన్ రాజ్, చెన్నమ్మ, రవికాంత్, సి.ఎం. శ్రీనివాసులు, జి. బాలస్వామి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి, కర్మచారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు

**. మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు**

**. అమరావతి ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది : మంత్రి ఫరూక్**

**. అమరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం**

**.వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి, వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్**



**నంద్యాల ఏప్రిల్ 5( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.

మంత్రి ఫరూక్ కేక్ కట్ చేశారు. విధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున మంత్రి ఫరూక్ ను సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు మహబూబ్ బాషా సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తెలుగు ప్రజలు గర్వించే స్థాయిలో కూటమి ప్రభుత్వం నిర్మిస్తుందని, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వేగవంతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారని అన్నారు.

నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అమరావతి రాజధానికి మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేస్తున్నదని తెలిపారు. జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్ తదితరులు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసం సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

**వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి ,వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్**

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున "కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ చట్టం 2014" అనుగుణంగా వీధి వ్యాపారుల సంక్షేమానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం సమర్పించారు. మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కేంద్ర చట్టం అనుగుణంగా టౌన్ వెండింగ్ కమిటీని ఏర్పాటు చేసి వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సహకరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటరమణ, అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్, కోశాధికారి అలీమ్, సంయుక్త కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చుక లోకేష్, అధిక సంఖ్యలో వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవచ్చు -సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరో ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):**
(సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# స్వతంత్ర సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ 118 జయంతి ఘనంగా నిర్వహించిన ప్రజాసంఘాలు.



**పాణ్యం ప్రతినిధి,05,ఏప్రిల్ (ప్రజారిపబ్లిక్ న్యూస్)** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ గారి 118 వ జయంతి కార్యక్రమాన్ని పాణ్యం మండల ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి చెందినభారత స్వతంత్ర సమరయోధుడు దళిత నాయకుడు రాజకీయ నాయకుడు 1936 నుండి 1986 వరకు దాదాపు 50 ఏళ్లపాటు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగినారు సుదీర్ఘకాలం కేంద్రమంత్రిగా వ్యవసాయ కార్మిక రక్షణ శాఖల మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన చరిత్ర ఈయన నకు దక్కుతుంది.

జగ్జీవన్ రామ్ భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. భారత్ పాకిస్తాన్ల మధ్య యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా విజయంలో కీలక పాత్ర పోషించారు. కావున ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం కృషి చేయాలని వారు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెరుగు శివ కృష్ణ యాదవ్. సిఐటియు మండల కార్యదర్శి. భాస్కర్ ఎస్ ఫ్ ఐ విద్యార్థి సంఘం నాయకులు.రాజా.సిఐటియు ఆటో యూనియన్ నాయకులు.నాగరాజు బాలసుబ్బయ్య మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సుంకులమ్మ దేవాలయం హుండీ లెక్కింపు.

**. ఈ సంవత్సరం నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం: ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**. హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు**



**నంద్యాల ఏప్రిల్ 5( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవస్థానం హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. దేవాలయం కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ హుండీ తెరిచి లెక్కింపు ప్రారంభించారు. హుండీ లెక్కింపు ముగిసిన తర్వాత చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న మాట్లాడుతూ హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు వచ్చిందని, దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఉగాది,కార్తీక మాసం,శివరాత్రి ప్రత్యేక పూజలు,శ్రీరామనవమి రోజు సీతారామ కళ్యాణం మరియు గ్రామోత్సవం నిర్వహించామన్నారు. భవిష్యత్తులో నంద్యాల పట్టణంలోని సుంకులమ్మ భక్తుల సహాయ సహకారాలతో నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యదర్శి చిమ్మా నాగన్న,ఉపాధ్యక్షులు గోపిశెట్టి వెంకట ప్రసాద్,యంచర్ల నరసింహారావు,సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బైగ్గారి నాగ మనోజ్, బైగ్గారి సురేష్,ఓజా ప్రసాద్,ఓజా హరి,ఎం.ప్రతాప్ పాల్గొన్నారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు



**అనంతపురం సంక్షేమం,ఏప్రిల్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
భారతదేశ మాజీ ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్, చర్చి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని, సమతావాది డా.బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడుతూ ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ మరియు సాధికారత అధికారి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, షెడ్యూల్ కులములు మరియు షెడ్యూల్ తెగల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com